6, 7 తరగతులు సామాన్య శాస్త్రము మరియు

8వ. తరగతి జీవ,భౌతిక రసాయన శాస్త్రములు.

ప్రశ్నా పత్రముల రూపకల్పన క్రమం

1. సమ్మేటివ్ పరీక్ష 2 (షాణ్మాసిక పరీక్ష) కొరకు నవంబర్ 2012/డిశంబర్ 2012 మాసము వరకు గల సిలబస్ దృష్టియందుంచుకొని ప్రశ్నాపత్రములను రూపొందించడమైనది.
2. తయారు చేయబడిన ప్రశ్నాపత్రములు నామూనా కొరకు మాత్రమే
3. ప్రతి ప్రశ్నాపత్రం తయారీకి ముందుగా భారత్వ పట్టికను రూపొందించి ఇవ్వడమైనది.
4. ప్రశ్నాపత్రములను నిర్ధారించిన విద్యాప్రమాణాల ఆధారంగా తయారు చేయడమైనది.
5. విద్యా ప్రమాణాలు:
   - i) విషయావగాహన (Conceptual Understanding)
   - ii) ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం (Asking Questions and making hypothesis)
   - iii) ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు (Experimentation and field investigations)
   - iv) సమాచార సేకరణ నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు (Information skills and projects)
   - v) బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం – భావప్రసారం (Communication through drawing and model making)
   - vi) అభినందించడం – సౌందర్యాత్మక స్పృహ కల్గిఉండటం, విలువలు (Appreciation and aesthetic sense and values)
   - vii) నిజజీవిత వినియోగం – జీవ వైవిధ్యం పట్ల సానుభూతి కలిగి ఉండటం (Application to daily life and concern to biodiversity)
6. ప్రశ్నాపత్రం లో వ్యాసరూప, లఘురూప సమాధాన ప్రశ్నలు ఇవ్వబడినవి.
7. పాఠ్యపుస్తకం నందలి పాఠ్యాంశములు ఒక్కొక్క అంశమునకు ప్రాధాన్యత ఇచ్చున్ విధంగా లేదా కొన్ని విద్యాప్రమాణాల సాధనకు అనుగుణంగా వుండవచ్చును. కావున ఆయా ప్రాధాన్యతల కనుగుణంగా భారత్వం కేటాయించడం జరిగింది. .
8. ప్రశ్నాపత్రముల తయారీకి సమ్మేటివ్-1 వరకు గల సిలబస్ నకు 40 నుండి 45 శాతం మరియు సమ్మేటివ్ -2 కొరకు అదనంగా పూర్తి కాబడిన సిలబస్కు 55 నుండి 60 శాతం ప్రాధాన్యత కల్పిస్తూ ప్రశ్నా పత్రములను తయారు చేయడం జరిగింది.
9. ప్రతి ప్రశ్నాపత్రం నందలి రోమన్ సంఖ్యలు విద్యాప్రమాణాలను సూచిస్తాయి.
10. సమ్మేటివ్-2 ప్రశ్నా పత్రం తయారీ కొరకు అన్ని విద్యా విద్యాప్రమాణాలకు ప్రాధాన్యత వుండునట్లుగా చూస్తూ మొత్తంగా 20 ప్రశ్నలను ఈయటం జరిగింది.

11. విద్యాప్రమాణాలు : III) ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు మరియు IV) సమాచార సేకరణ ప్రాజెక్టు పనులకు మదింపు చేయుటకు పూర్తికాబడిన సిలబస్ నందలి తరగతి గదిలో జరిగిన లేదా నిర్వహించిన ప్రయోగాలు/ప్రాజెక్టు పనులలో విద్యార్థి పాత్ర, ప్రయోగ నైపుణ్యం, నివేదిక రూపకల్పన, దత్తాంశ సేకరణ మొదలగు అంశాలను పరిగణలోనికి తీసుకొని మదింపు చేసే విధంగా ప్రశ్నా పత్రములను తయారుచేయటం జరిగింది.
12. విద్యాప్రమాణాలు : VI) అభినందిచడం, సౌందర్యాత్మక స్పృహ – విలువలు, VII) నిత్యజీవిత అన్వయం, జీవవైవిద్యం ప్రమాణాలలో విద్యార్థులు కనీసం 4 వాక్యాలు రాయగలిగితే A+ గాను, 3 వాక్యాలు రాయగల్గితే A గాను, 2 వాక్యాలు రాయగల్గితే B+ గాను, 1 వాక్యాలు రాయగల్గితే B గాను, పూర్తిగా తప్పు వ్రాసిన లేదా ఏమీ రాయలేకున్న C గాను పరిగణించాలి.
13. టర్మినల్ (సమ్మేటివ్) పరీక్షలకొరకు గం.2.30 ని.లు కాలపరిమితిని దృష్టి యందుంచుకొని ప్రశ్నాపత్రము తయారు చేయటం జరిగింది.

సామాన్య శాస్త్రం

జవాబు పత్రాల మూల్యాంకనం – గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+, A, B+, B, C గ్రేడులను ఇవ్వాల్సి వుంటుంది. వివిధ గ్రేడుల విలువలను (గ్రేడ్ పాయింట్) ను కింది విధంగా గుర్తించి మొత్తం సబ్జెక్టు గ్రేడ్ ను నిర్ధారించాలి.

పట్టిక – I

గ్రేడు	గ్రేడు వ్యాప్తి (నుండి – వరకు)	గ్రేడ్ వివరములు	గ్రేడ్ పాయింట్లు
'సి' గ్రేడ్	0 నుండి 0.5 వరకు	Need Help	0
'బి' గ్రేడ్	0.6 నుండి 1.5 వరకు	Fair	1
'బి+' గ్రేడ్	1.6 నుండి 2.5 వరకు	Good	2
'ఎ' గ్రేడ్	2.6 నుండి 3.5 వరకు	Excellent	3
'ఎ+' గ్రేడ్	3.6 నుండి 4.0 వరకు	Out Standing	4

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్య చే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యా ప్రమాణంలో A+/A/B+/B+/C గ్రేడు ను నిర్ధారించాలి. క్రింది ఉదాహరణను పరిశీలించండి:

ఉదాహరణ1:

విద్యాప్రమాణం గ్రేడ్ నిర్ణయం: ఒక విద్యా ప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినప్పుడు వాటికి వచ్చిన గ్రేడు A+, B, B+, C, C, గా గుర్తించ బడిన, అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడు ను క్రింది విధంగా ఇవ్వాలి.

ప్రశ్న సంఖ్య	గుర్తించిన గ్రేడు	విలువ (పాయింట్లలో)
1	A+	4
2	B	1
3	B+	2
4	C	0
5	C	0
మొత్తం పాయింట్లు		7

విద్యాప్రమాణం గ్రేడు=మొత్తం పాయింట్లు / విద్యా ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య

7/5=1.4 (గ్రేడు 'బి' పట్టిక 1ఆధారంగా)

గమనిక: ప్రశ్నా పత్రంలో ఒక ప్రశ్నక్రింద 4 అంశాలను ఈయటం జరిగింది. (లఘు సమాధాన ప్రశ్నలు) అటువంటి సందర్భంలో ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి ఆ ప్రశ్నకు గ్రేడు నిర్ధారించాలి. అనగా 4 సరైన సమాధానాలు వ్రాస్తే A+ గాను, 3 రాస్తే A, 2 రాస్తే B+ గాను, 1 రాస్తే B గాను, ఏమీ రాయకుంటే C గాను గ్రేడింగ్ ఈయవలసి వుంటుంది.

ఉదాహరణ : 2

సామాన్య శాస్త్రం నందు గల 7 విద్యాప్రమాణాలు ఉన్నవి కనుక ఒక విద్యార్థికి వరుసగా A+, C, B, A, C, B, A గ్రేడులు వచ్చిన సందర్భంలో సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

విద్యా ప్రమాణాల సంఖ్య	గుర్తించిన గ్రేడు	విలువ (పాయింట్లలో)
1	A+	4
2	C	0
3	B	1
4	A	3
5	C	0
6	B+	2
7	A	3
మొత్తం		13

సబ్జెక్టు గ్రేడు = మొత్తం పాయింట్లు / విద్యా ప్రమాణాల సంఖ్య

= 13/7 = 1.87 = B+ గ్రేడు (పట్టిక 1 ఆధారంగా)

ఉదాహరణ : 3

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

ఉదాహరణ : 4

తరగతి గ్రేడు నిర్ణయం: ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థుల సంఖ్య చే భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

ఉదాహరణ: 5

ఒక పాఠశాల లోని తరగతి వారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.